క్లుప్తంగా

సావిత్రీబాయి పూలే ట్రస్టు రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఫణిశ్రీ



సామర్లకోట: మహిళలకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్.ఫణిశ్రీ సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్టు ఉపాధ్యక్షురాలుగా నియమితులయ్యారు. తెలంగాణ, ఆంధ్రలో రెండు దశాబ్దలుగా శరీర, అవయదాతల సంఘంగా సావిత్రి బాయి పూలే ట్రస్టుకు పేరుంది. అవయదానం చేయండి.. మరణించినా జీవించండి అనే నినాదంతో ఈ ట్రస్టు ముందుకు వెళుతోంది. ఈ మేరకు ఫణిశ్రీ చేస్తున్న సేవలను గుర్తించి ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టరు గూడురు సీతామహాలక్ష్మి ఆమెను రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నియమించారు. మంగళవారం ఫణిశ్రీ విలేకర్లతో మాట్లాడుతూ ట్రస్టుకు మంచి పేరు తీసుకు వచ్చేలా తన వంతు కృషి చేస్తానని వివరించారు.

కబడ్డీలో కిట్స్ విద్యార్థుల ప్రతిభ



కబడ్డీ జట్టు సభ్యులను అభినందిస్తున్న చైర్మన్ శ్రీనివాసరావు

పెద్దాపురం: జేఎన్‌టీయూకే సెంట్రల్ జోన్ కబడ్డీ టోర్నమెంట్‌లో భాగంగా విజయవాడలో నిర్వహించిన పోటీల్లో దివిలి కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనపర్చారు. 52 జట్లు పోటీల్లో పాల్గొనగా కిట్స్ జట్టు ద్వితీయ స్థానం సాధించింది. జట్టు సభ్యులను మంగళవారం కళాశాల చైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు అభినందించారు.

నాగులపల్లిలో రీ సర్వే గ్రామసభ

కొత్తపల్లి: మండలంలోని నాగులపల్లి గ్రామ సచివాలయం-2 వద్ద మంగళవారం తహసీల్దార్ చిన్నారావు ఆధ్వర్యంలో రీ సర్వే రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. రీ సర్వేలో జరిగిన సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. నవంబర్ ఒకటిన కొండెవరం గ్రామ సచివాలయం-1 వద్ద గ్రామసభ నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రపంచ శాంతి కోరుతూ సైకిల్ యాత్ర



సైకిల్ యాత్ర ప్రారంభిస్తున్న ప్రబోధకులు

పెద్దాపురం: ప్రపంచ శాంతి కోరుతూ ప్రతి ఒక్కరూ దేవుడిని ప్రార్థించాలని క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరం వ్యవస్థాపకులు నంగిన సత్యానందం, ప్రముఖ వైద్యుడు చిర్రావూరి గంగారావు (దత్తుడు డాక్టర్), శాంతివర్ధన మినిస్ట్రీస్ అధినేత రాయవరపు వీరబాబు అన్నారు. క్రిస్టియన్ గాస్పల్ మినిస్ట్రీస్ (సీజీఎం) వ్యవస్థాపకుడు నంగిన శామ్యూల్ సుదీప్ ఆధ్వర్యంలో మండలంలోని తిరుపతి గ్రామం నుంచి మర్లావ, తూర్పుపాకల, జె.తిమ్మాపురం, జగ్గంపేట మండలం కాట్రావులపల్లి, గండేపల్లి మండలం రామేశ్వరంపేట, ఆనూరు, సింగంపల్లి, బిక్కవోలు మీదుగా పెదబ్రహ్మదేవం, మేడపాటు, వేట్లపాలెం, సామర్లకోట, జి.రాగంపేట, వడ్లమూరు, గోరింట, దివిలి నుంచి తిరుపతి వరకు ఆయా గ్రామాల్లో సైకిల్ సువార్త యాత్రను మంగళవారం ప్రారంభించారు. దైవజనులు వంకా జాన్, అభిషేక్, బ్లెస్సింగ్ మాట్లాడుతూ క్రీస్తు సువార్తలో భాగంగా ప్రపంచ శాంతిని కోరుతూ చేపట్టే సైకిల్ యాత్రకు సుమారు 58 మంది రావడం అభినందనీయమన్నారు.

బాణసంచా తయారీని నిలిపివేయండి



వేట్లపాలెంలోని బాణసంచా విక్రయ దుకాణాన్ని తనిఖీ చేసిన అధికారులు

సామర్లకోట: మండల పరిధిలో బాణసంచా దుకాణాలను రెవెన్యూ, అగ్నిమాపక, పోలీసు అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. ఈ మేరకు వేట్లపాలెం గ్రామంలో బాణసంచా తయారు చేస్తున్న మూడు షాపులు, జి.మేడపాడులో ఒక షాపులోని బాణసంచా తయారీని వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. దీపావళి ముగిసే వరకు శాశ్వత బాణసంచా తయారీ దుకాణాల్లో పనులు నిలిపివేయాలని జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి ఎం.శ్రీహరిజగన్నాథ్, తహసీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి ఆదేశించారు. అలాగే బాణసంచా విక్రయదారులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. వీఆర్వోల పర్యవేక్షణల్లో ఎక్కడైనా బాణసంచా తయారు చేస్తున్నట్టు గుర్తిస్తే వెంటనే లైసున్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం పెద్దాపురం మండలం జి.రాగంపేటలోను, సామర్లకోట మండలం పనసపాడు గ్రామంలోని గంధకం యూనిట్లను పరిశీలించి దీపావళి ముగిసే వరకు యూనిట్లను మూసివేయాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో డిప్యూటీ తహసీల్దార్ వై.శ్రీనివాసు, వీఆర్వోలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం.. అస్తవ్యస్తం

- నిర్వీర్యమవుతున్న సచివాలయ వ్యవస్థ
- గతంలో అందుబాటులో 545 సేవలు
- నేడు అయోమయ స్థితిలో ఉద్యోగులు



గ్రామ సచివాలయం

కొత్తపల్లి: ప్రజలకు పాలనను చేరువ చేసేందుకు, గాంధీజీ కలలుగన్న స్వరాజ్య సాధనలో భాగంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చి స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారు. గ్రామాల్లో ఆధునిక వసతులతో కార్యలయ భవనాలు నిర్మించి పల్లె వాసులకు ఊర్లోనే దాదాపు 554కు పైగా సేవలు అందేలా చర్యలు చేపట్టారు. వివిధ పనుల నిమిత్తం వచ్చే వారితో కార్యాలయాలు నిత్యం రద్దీగా ఉండేవి. కూటమి ప్రభుత్వం వచ్చాక వాటిని నిర్వీర్యం చేయడానికి పూనుకుంది. సిబ్బందికి విధులు కేటాయించకపోవడంతో ఖాళీగా ఉంటున్నారు. దీంతో సేవలు అందక పల్లెవాసులు ఇక్కట్లు పడుతున్నారు.

రెండు వేల జనాభా ఉన్న గ్రామాల్లో రూ.40 లక్షల వ్యయంతో నూతన సచివాలయ భవనాలు నిర్మించారు. నియోజకవర్గంలో 85 సచివాలయాలు ఉండగా సుమారు 800 మందికి పైగా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. గ్రామ సచివాలయాల్లో 554కు పైగా సేవలందేవి. పనులన్నీ గ్రామస్థాయిలోనే అవుతుండటంతో ప్రజలు మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాలకు వెళ్లడం తగ్గడంతో వారికి సమయంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులు తప్పాయి. అలాగే త్వరగా పనులవు తుండటం, ఖాళీ సమయంలో కార్యాలయానికి వెళ్లేవారు. దీంతో వారు ఉపాధి, వ్యవసాయ పనులను మానుకోవాల్సిన అవసరం తప్పేది.

పింఛన్ల పంపిణీకే పరిమితం..

గతంలో ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ నేతలు సచివాలయ వ్యవస్థపై అడ్డగోలు విమర్శలు చేసేవారు. సచివాలయ ఉద్యోగులే నేడు కూటమి ప్రభుత్వాని దిక్కుగా మారారు. గతంలో ఒకటో తేదీన వలంటీర్లు అవ్వాతాతలకు, దివ్యాంగులకు, వితంతువులకు సుర్యోదయం కాక ముందే ఇంటి వద్దే పింఛన్లు అందించేవారు. నేడు వలంటీర్లను పక్కన పెట్టి సచివాలయ ఉద్యోగులతో ఒకటో తేదీ 95 శాతం పైగా పింఛన్లు పంపిణీ చేశామని గొప్పలు చెప్పడం వెనుక సచివాలయ ఉద్యోగుల పాత్ర కీలకం అనేది జగమెరిగిన సత్యం. సచివాలయాల్లో సేవలకు కుటమి ప్రభుత్వం పూర్తిగ కుదించింది.

వివరాలు ఇలా..

గ్రామం	సచివాలయాలు
కొత్తపల్లి	24
పిఠాపురం	24
పిఠాపురం టౌన్	15
గొల్లప్రోలు	15
గొల్లప్రోలు నగర పంచాయతీ	7

సేవలు అందేలా చూడాలి



గ్రామాల్లో సచివాలయ సేవలు ప్రజలకు అందేలా చూడాలి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సచివాలయ సేవలు అందుబాటులో లేవు. ప్రభుత్వ ఏర్పడి నాలుగు నెలలు గడిచినా పింఛన్, రేషన్ కార్డుల వెబ్‌సైట్ ఓపెన్ కాలేదు. వికలాంగులు, వృద్ధులు, వితంతువులు పంఛన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎదురు చూస్తున్నారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ శాఖలపై ప్రజా స్థితిగతులపై అవగాహన ఉన్న సచివాలయ ఉద్యోగులను ఎలా వినియోగించేకోవాలనేది ప్రభుత్వం తెలుసుకోవాలి.

– ఎల్లాజీ, ఉప్పాడ

రైతుల భూమికి హామీ రీ సర్వే

- అత్యధిక స్థాయిలో 83 అర్జీలు
- తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి



సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి

సామర్లకోట: రైతుల స్వాధీనంలో ఉన్న భూమికి హామీగా రీ సర్వే ఉంటుందని తహసీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి అన్నారు. మండల పరిధిలో అచ్చంపేట గ్రామంలోని కల్యాణ మండపంలో మంగవారం నిర్వహించిన రీ సర్వే అవగాహన సదస్సు కు ఆయన అధ్యక్షత వహించారు. భూ సమస్యల పరిష్కారానికి ఈ రీ సర్వే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. రైతుల దస్తావేజులోను, వారి స్వాధీనంలో ఉన్న భూమి మరొకరికి రికార్డు అయితే రీ సర్వేలో పరిష్కరిస్తామన్నారు. ప్రతి రైతు ఈ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ సభల్లో సాయంత్రం వరకు 83 అర్జీలు వచ్చాయని ఆయన తెలిపారు. నవంబరు రెండో తేదీ శనివారం పనసపాడులో గ్రామసభ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరం రెడ్డి చినబాబు, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ వై శ్రీనివాసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం ఎందుకు?

- మున్సిపల్ ఆదాయంపై దృష్టి ఏది?
- అధికారులపై కౌన్సిల్ ఆగ్రహం
- సాక్షి కథనంపై స్పందించిన కౌన్సిల్



సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిల్ సభ్యులు

పెద్దాపురం: ప్రజా సమస్యలపై మీ తీరు మార్చుకోరా.. పట్టణంలో పారిశుధ్యం క్షీణిస్తోందని పత్రికల్లో నిత్యం వార్తలు వస్తున్నా పట్టించుకోరా అంటూ కౌన్సిల్ సభ్యులు అధికారులపై ధ్వజమెత్తారు. కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసీ మంగ తాయారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ స్థానిక శతాబ్ది పార్కులో సమస్యలపై 'సాక్షి'లో కథనం వచ్చినా ఆర్భాటంగా క్యాంటిన్ ప్రారంభించారే తప్ప అక్కడ పిచ్చితుప్పలు, పాముల బెడదపై ఏం చర్యలు చేపట్టార కౌన్సిల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై కమిషనర్ కేవీ పద్మావతి స్పందిస్తూ గోదావరి పైప్‌లైన్ మరమ్మత్తు పూర్తి చేశామని, లీకుల సమస్యల లేకుండా చూస్తామన్నారు. పార్కులో శానిటేషన్ పనులు మరింత మెరుగుపరుస్తామన్నారు. కౌన్సిలర్ పప్పల దుర్గారావు మాట్లాడుతూ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ అద్దెలు ఆదాయనికి గండి కొట్టేలా అధికారులు తీరుందన్నారు. కౌన్సిలర్లు విడదాసరి రాజా, ఆకుల కృష్ణ బాపూజీ మాట్లాడుతూ వేములవారి జంక్షన్‌లో ప్రభుత్వ స్థలంలో అనుమతులున్నాయని, అక్కడ ఉన్న ప్రజల ఇబ్బందులు దృష్ట్యా పబ్లిక్ టాయిలెట్ నిర్మాణం కూడా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని రాజా అన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ డీఈ ప్రకాశరావు, ఏఈ జీవ ప్రసాద్, మేనేజర్ జ్యోతిరాణి, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, షేక్ రఫీ, తలారి శ్యామలత, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఆయా విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎం మండల కన్వీనర్‌గా క్రాంతికుమార్



పెద్దాపురం: సీపీఎం మండల కన్వీనర్‌గా డి.క్రాంతికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక వరలహాయ్యపేట యాసలపు సూర్యారావు భవనంలో మంగళవారం కేదారి నాగు అధ్యక్షతన జిల్లా మహాసభల్లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా క్రాంతికుమార్, సభ్యులుగా నీలపాల సూరిబాబు, సిరిపురపు శ్రీనివాస్, కేదారి నాగు, స్నేహలు ఎన్నికయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను సత్వరమే అమలు చెయ్యాలన్నారు. కేంద్రంలోని మోడి సర్కారుతో కలిసి కూటమి నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఏం సాధించారన్నారు. అనంతరం మండలంలో ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలని, పూర్తి స్థాయిలో గోదావరి జలాలు అందించాలని, ఏరియా ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రికి మార్చాలని పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగుళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగుళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నైసెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నైసెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రగాచి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగుళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగుళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగుళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కొయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రుఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40
18189	టాటానగర్-ఎర్నాకులం	గురు,ఆది	22-33	22-35
12739	విశాఖ-సికింద్రాబాద్	ప్రతి రోజు	22-54	22-55

వైఎస్సార్ విగ్రహం ఏర్పాటు చేయాలి

- జనం తిరగని చోట విద్యుత్ స్తంభాలా?
- కౌన్సిల్ సమావేశంలో సభ్యుల ధ్వజం
- అజెండాలో రెండు అంశాలు వాయిదా



సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇస్తున్న చైర్‌పర్సన్, కమిషనర్

సామర్లకోట: గడియారం స్తంభం వద్ద వైఎస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి గతంలోనే తీర్మానం జరిగిందని, ప్రస్తుతం ఎన్టీఆర్ విగ్రహం ఏవిధంగా ఏర్పాటు చేస్తారని కౌన్సిలర్ నేతల హరిబాబు ప్రశ్నించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ, అత్యవసర సమావేశాలు జరిగాయి. ప్రజా సమస్యలపై చర్చించడానికి జీరో అవర్ ఇవ్వాలని సభ్యులు కొరగా చైర్‌పర్సన్ నిరాకరించారు. అత్యవసర సమావేశంలో రెండో అంశంలో గడియారం స్తంభం వద్ద ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు అంశాన్ని నేతల హరిబాబు వ్యతిరేకించారు. గతంలో జరిగిన తీర్మానానికి విలువ లేదా అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆ అంశాన్ని వాయిదా వేయాలని డిమాండ్ చేయడంతో ఆ అంశాన్ని వాయిదా వేశారు. అజెండాలో నాలుగో అంశం చర్చ సందర్భంగా హరిబాబు నిర్మానుష్యంగా ఉన్న ప్రదేశాలలో విద్యుత్ లైటు ఎందుకు ఏర్పాటు చేశారని ప్రశ్నించగా ఇదే అంశాన్ని 22వ వార్డు కౌన్సిలర్ పితాని కృష్ణ వ్యతిరేకించారు. తన వార్డులో విద్యుత్తు స్థంబాలు శిథిలమై కూలి పాయే స్థితిలో ఉన్నాయని, దీనిపై గత నాలుగు సమావేశాల నుంచి అడుగుతున్నా పట్టించుకోవడం లేదని కృష్ణ ఆరోపించారు. 15 రోజులల్లో తన వార్డులో విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయకపోతే నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు. ఈ మేరకు ఏఈ రమేష్ సానుకూలంగా స్పందించి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కాగా మున్సిపల్ షాపుల అద్దెల తగ్గింపు అంశాన్ని వాయిదా వేశారు. సమావేశంలో వైస్‌చైర్మన్ గోకిన సునేత్రా దేవి, అధికార, ప్రతిపక్ష సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మేజర్ డ్రైన్ నిర్మించాలి



మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతి పత్రం అందజేసిన కాళ్ల శ్యామల, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ

స్థానిక 16వ వార్డులోని చంద్రశేఖరస్వామి ఆలయం వద్ద ఉన్న మేజర్ డ్రైనులో పూడిగతీత పనులు ప్రారంభించి, డ్రైను నిర్మించాలని ఆ వార్డు కౌన్సిలర్ కాళ్ల శ్యామల మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణకు ఆమె చాంబర్‌లో వినతి పత్రం అందజేశారు. డ్రైను శిథిలం కావడంతో వర్షాలు వచ్చిన సమయంలో మురుగునీరు సమీపంలోని ఇళ్లలోకి వెళ్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యను దృష్టిలో ఉంచుకుని వెంటనే నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ సమస్యపై కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. సమావేశంలో కమిషనర్ ఎ.శ్రీవిద్య, మాజీ కౌన్సిలర్ కాళ్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాక్సింగ్‌లో ఐశ్వర్యకు కాంస్యం



ఐశ్వర్యను అభినందిస్తున్న కోచ్ లక్ష్మణరావు

పిఠాపురం: విజయవాడలో ఈ నెల 27 నుండి 29వ తేదీ వరకు విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-19 స్కూల్ గేమ్స్ బాక్సింగ్ 81 కేజీ ఓపెన్ వెయిట్ విభాగంలో పిఠాపురానికి చెందిన జె.ఐశ్వర్య కాంస్య పథకం సాధించారు. ఈ మేరకు కోచ్ పి.లక్ష్మణరావు మంగళవారం ఈ విషయాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్-19 స్కూల్ గేమ్ సెక్రటరీ శివరామ కృష్ణ ఐశ్వర్యను అభినందించారు.

భక్తి శ్రద్ధలతో లక్ష్మీదేవి గ్రామోత్సవం

సామర్లకోట: స్థానిక గోదావరి కాలువ ఒడ్డున ఉన్న మాండవ్యనారాయణస్వామి దేవేరి లక్ష్మీదేవి గ్రామోత్సవం మంగళవారం భక్తి శ్రద్ధలతో సాగించింది. లక్ష్మీదేవి అమ్మవారి జన్మ నక్షత్రమైన ఉత్తరను పురస్కరించుకుని ఉదయం అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఆలయం నుంచి కాలిబాట వంతెన మీదుగా ఫ్లై ఓవర్, సత్యనారాయణపురం, స్టేషన్ సెంటర్, గాంధీచౌక్, చిన్న వీధి, పెద్ద వీధి, యార్లగడ్డ వారి వీధి, మఠంసెంటర్, అయోధ్య రామపురం, కొత్తూరు మీదుగా గ్రామోత్సవం ఆలయానికి చేరింది.

నిబంధనలు బేఖాతరు

- అక్రమంగా మందుగుండు సామగ్రి తయారీ, విక్రయాలు



మందుగుండు దుకాణం తనిఖీకి వచ్చిన అధికారులు

కొత్తపల్లి: మండలంలో దీపావళి సందడి రెండు రోజుల ముందు నుంచే ప్రారంభమైంది. మందుగుండు సామగ్రి విక్రయించే దుకాణాల్లో ఎటువంటి నియమ నిబంధనలు పాటించకుండానే వ్యాపారాలు సాగిస్తున్నారు. షాపులను పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులకు మామూళ్లు ముట్టడం వల్లే పట్టించుకోవడంలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీపావళికి విక్రయించే బాణసంచా దుకాణాలు రేకు షెడ్‌లోనే ఏర్పాటు చేయాల్సి ఉంది. షాపుల వద్ద అగ్ని ప్రమాదాల నియంత్రణకు సంబంధించి ఎటువంటి రక్షణ చర్యలూ చేపట్టిన దాఖలాలు కనిపించడం లేదు. షాపుల వద్ద డ్రమ్ముల్లో నీరు, ఇసుక బస్తాలు అందుబాటులో ఉంచుకోవాల్సి ఉండగా నిర్వాహకులు మాత్రం ఖాళీగా డ్రమ్ములను ఉంచుతున్నారు. ధరలు ఇష్టానుసారంగా పెంచేసి విక్రయిస్తున్నారని కొనుగోలు దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం కన్నా ఈ సారి రెట్టింపు ధరలయ్యాయి. అయినప్పటికి భారీగా మందుగుండు సామగ్రిని కొనుగోలు చేస్తున్నారు. మండలంలో తహసీల్దారు కార్యాలయం సమీపంలో వాకతిప్పలో ఉన్న లే అవుట్‌లో మూడు దుకాణాలు, ఉప్పాడలో మూడు, మూలపేటలో మూడు, కొండెవరంలో ఒకటి మందుగుండు సామాగ్రి దుకాణాలను భారీ స్థాయిలో ఏర్పాటు చేశారు. సామగ్రిని విక్రయించే షాపుల వద్ద రక్షణ చర్యలు మచ్చుకైనా కనిపించడం లేదు. సంబంధిత అధికారులు సైతం పట్టించుకోవడం లేదంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ధరలు పెరిగినా కొనుగోళ్లు మాత్రం జోరుగా సాగుతున్నాయి. అయితే కొంతమంది అనుమతులు లేకున్నా లోపాయికారిగా విక్రయాలు సాగించేందుకు సిద్ధమవుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆయా దుకాణాల వద్ద ఏ ప్రమాదం జరిగిన పూర్తి బాధ్యత వ్యాపారులదేనని అధికారులు చెబుతున్నారు.